రేషన్ బియ్యం పట్టివేత

చిల్పూరు, నవంబర్ 15 : అక్రమంగా నిల్వ చేసిన 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా సీజ్ చేసినట్లు ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండికొండకు చెందిన పల్లేపు రమేశ్, పోట్లబత్తిని రమేశ్, ఆలకట్ల రమేశ్ మూడు ఆటోల్లో మండలంలోని నష్కల్ నుంచి పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరస్తున్నట్లు సమాచారం మేరకు తనిఖీ చేసి 15 క్వింటాళ్లు సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. తనిఖీల్లో ఏఎస్సై జయకుమార్, కానిస్టేబుల్ వీరన్న, రాజు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసిన పోలీసులు

ఇసుక ట్రాక్టర్ సీజ్

దేవరుప్పుల, నవంబర్ 15: ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు శుక్రవారం సీజ్ చేశారు. ఎస్సై సృజన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెద మడూరువాగు నుంచి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. స్థానిక అవసరాలకు ఇసుక కావాలంటే తహసీల్దార్ నుంచి అనుమతి తీసుకోవాలని, అనుమతులు లేకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

రేపు పోతరాజు పునఃప్రతిష్ఠ

దేవరుప్పుల, నవంబర్ 15: మండలంలోని పెదమడూరు కంఠమహేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం పోతరాజు పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం ఉంటుందని పెదగుంటి, చిన గుంటి పెద్దలు తెలిపారు. బీఆర్ఎస్ మండల నాయకులు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ ఆర్థిక సాయంతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో మహా అన్నదానం ఉంటుందని, భక్తులు తరలిరావాలని కోరారు.

డాక్టరేట్ అందుకుంటున్న అంబాల శ్రీధర్

అంబాల శ్రీధర్‌కు డాక్టరేట్

దేవరుప్పుల, నవంబర్ 15: దేవరుప్పులకు చెందిన అంబాల శ్రీధర్‌కు ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ హానరరీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఏసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమి నేతృత్వంలో ఈ అవార్డు ప్రదానోత్సవం శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో ప్రముఖుల చేతులమీదుగా అందుకున్నారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సోషల్ సర్వీస్, యూత్ డెవలప్‌మెంట్ అండ్ ఆర్ట్స్ విభాగంలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. డాక్టరేట్ రావడంపై శ్రీధర్‌ను కార్యాలయ ఉద్యోగులు అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED TELECALLERS

jobs Apply Now!

★ URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVESJOB LOCATION: HANAMKONDA, CONT: +91 9398286149.
NTW-7705

WANTED
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముల తో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఆంజనేయ ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

చిల్పూరు : చిల్పూరులో సామూహిక వ్రతాలు చేస్తున్న భక్తులు

దేవరుప్పుల: దేవరుప్పుల శివాలయంలో సామూహిక అభిషేకాలు

ఆలయాల్లో కార్తిక పూజలు

- ఉదయం నుంచే భక్తుల కిటకిట
- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు
- సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

జనగామ, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ) : కార్తిక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం జిల్లాలోని ప్రముఖ ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయం 4గంటల నుంచే ఆలయాల్లో భక్తులు బారులు తీరారు. అత్యంత భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించారు. దీపకాంతుల్లో ఆలయాలు దేదీప్యమానంగా వెలిగిపోయాయి. జిల్లా వ్యాప్తంగా కార్తిక పౌర్ణమి నేపథ్యంలో శివాలయాల్లో తెల్లవారుజామున 4.30గంటలకు మహన్యాస ఏకాదశ పూర్వక రుద్రాభిషేకాలతో పూజలు జరిగాయి. భక్తులు రోజంతా ఉపవాస దీక్షలు చేస్తూ ప్రదోషకాలంలో అభిషేకించి మారేడు దళాలతో పూజించారు. పాలకుర్తి సోమేశ్వరస్వామి, కొడవటూరు సిద్దుల గుట్ట, జనగామ పాతబీటు బజార్ రామలింగేశ్వర స్వామి, బాణాపురం వేంకటేశ్వరస్వామి ఆలయం, చీటకోడూరు పంచకోసు రామలింగేశ్వర, చిల్పూరు లక్ష్మినర్సింహాస్వామి, జీడికల్ ఆలయాలతోపాటు ఇతర ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పాలకుర్తి సోమేశ్వరస్వామి, కొడవటూరు రామలింగేశ్వర స్వామి, జిల్లా కేంద్రంలోని బాణాపురం వేంకటేశ్వరస్వామి రామలింగేశ్వరస్వామి (శివాలయం), చీటకోడూరులోని పంచకోసు రామలింగేశ్వరస్వామి, సుభాష్‌వీధిలోని భక్త హనుమాన్, శ్రీరాంనగర్ మూలబావి కాలనీలోని అభయాంజనేయస్వామి ఆలయాలు సహా పలు శైవ, వైష్ణవ ఆలయాల్లో దీపోత్సవం, సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించారు. బాణాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో సిద్దాంతి నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్య ఆధ్వర్యంలో రాత్రి లక్షదీపార్చన, అఖండ జ్యోతి వెలిగించే కార్యకమాలు జరిగాయి. అమ్మబావి ఉప్పలమ్మ సహిత ఆంజనేయస్వామి ఆలయంలో 11 జంటలతో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి వారణాసి పవన్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా, బెలిదే శ్రీధర్, గట్టు దామోదర్, పెద్ది కుసుమ, కొత్తూరు శ్రీకాంత్, మారం ప్రవీణ్, రామకృష్ణ, నాగబండి ప్రమోద్, ఈవో కేకే రాములు, వంశీ, శశి, సోమవి జయ, బాలరాజు, ఎర్రం ప్రసాద్, నాగమణి, జోగు పర్తి రాజయ్య, సిద్ధమ్మ, నర్సమ్మ పాల్గొన్నారు.

జనగామ చౌరస్తా: శ్రీరాంనగర్ సీతారామచంద్రస్వామి ఆలయంలో సత్యనారాయణస్వామి వ్రతాలు

బచ్చన్నపేట: కొడవటూరులో వ్రతాలు

దేవరుప్పుల: కార్తిక పౌర్ణమి సందర్భంగా శివాలయానికి వచ్చిన భక్తులు

జిల్లా కేంద్రంలో..

జనగామ చౌరస్తా/జనగామ రూరల్: కార్తిక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని అమ్మబావి ఉప్పలమ్మ ఆలయంలోని శివాలయంతోపాటు శ్రీరాంనగర్ (మూలబావి) హనుమత్ రామనాథ సహిత సీతారామచంద్రస్వామి ఆలయంలో వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఉదయం పంచామృత విశేష అభిషేకాలు, అలంకరణ, ఆరాధనలు, భక్తులందరికీ అర్చనలు జరిగాయి. ప్రధాన అర్చకులు పవన్‌శర్మ, మోహనకృష్ణ భార్గవ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించి మహదాశీర్వచనం, తీర్థప్రసాదాల వితరణ చేశారు. కిరణ్, కందాడి యాదగిరి, కృష్ణమూర్తి, మల్లారెడ్డి, రాంబాబు, పాశం శ్రీశైలం, హనుమారెడ్డి, నాగరాజు, సంజీవరెడ్డి, దామోదర్‌రెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు. జనగామ మండలంలోని గ్రామాల్లో ప్రజలు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఇళ్ల ముందు దీపాలు వెలిగించారు.

సిద్దులగుట్టలో..

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూరు గ్రామ సిద్ధేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఘనంగా కార్తిక మాస పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. ప్రధాన పూజారి ఓంనమఃశివాయ ఆధ్వర్యంలో అర్చకులు సదాశివుడు, మహాశివుడు స్వామివారికి పూజలు నిర్వహించారు. స్వయంభూ సిద్ధేశ్వరుడు కొలువు దీరిన గుట్టపై ఉన్న గుండాల్లో స్నానాలు ఆచరించి, కొబ్బరికాయలు కొట్టి కొండ గుహలోని స్వామివారికి మొక్కులు చెల్లించారు. కొత్త వాహనాలు కొనుగోలు చేసిన వారు వాహన పూజలు చేయించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో భక్తులు సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరుపుకున్నారు. ఈవో చిందం వంశీ, సిబ్బంది గంగం భానుప్రకాశ్ రెడ్డి, నూకల లక్ష్మికాంత్‌రెడ్డి పాల్గొన్నారు. బచ్చన్నపేటలోని శివభక్త మార్కండేయస్వామి ఆలయంలో పూజారి గణపురం ఆనంద్‌స్వామి ఆధ్వర్యంలో పద్మశాలి కుల బాంధవులు మార్కండేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. వందలాదిగా భక్తులు కార్తీకదీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.

జీడికల్‌లో..

లింగాలఘనపురం: మండలంలోని జీడికల్ ఆలయానికి శుక్రవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పుష్కరిణిలో కార్తిక పున్నమి స్నానాలు చేసి స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆలయంలో లక్ష్మీపూజతో బ్రహ్మోత్సవాలకు పూజారులు అంకురార్పణ చేశారు. ఈవో వంశీ, కేకే రాములు, సిబ్బంది భరత్‌కుమార్, మల్లేశం, శంకర్, పూజారులు మురళీధరాచార్యులు, భార్గవాచార్యులు, ఏలె నరసింహమూర్తి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

దేవరుప్పుల శివాలయంలో..

దేవరుప్పుల: స్థానిక భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం కార్తిక పూజలు ఘనంగా జరిగాయి. ప్రాతఃకాల సమయంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరాగా ఆలయ అర్చకుడు పెద్దాపురం వేంకటేశ్వరశర్మ నేతృత్వంలో సామూహిక అభిషేకాలు, రుద్రాభిషేకం, దీపారాధన చేశారు. సాయంత్రం మహిళలు వందల సంఖ్యలో తరలిరాగా సామూహిక దీపారాధనలో ఆలయంలో కాంతులు వెదజల్లాయి. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఇండ్ల ముందు దీపాలు వెలిగించి పటాకులు కాల్చారు.

చిల్పూరులో...

చిల్పూరు : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ మండపంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణస్వామి వత్రాలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలతో పాటు పక్క జిల్లాలు, పక్క రాష్ట్రాల నుంచి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న దంపతులు, మాజీ ఆలయ చైర్మన్ పోట్లపెల్లి శ్రీధర్‌రావు, మాజీ ఆలయ డైరెక్టర్ సంగోజు మోహన్‌చారి-శంకరలక్ష్మీ దంపతులు, అర్చకులు ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది కుంర్రెంల మోహన్, వీరన్న, మహేశ్, విషాల్, రాజశేఖర్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట: మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో కార్తిక పౌర్ణమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నర్మెట కాశీవిశ్వనాథ, ఆంజనేయస్వామి ఆలయాల్లో కార్తీక దీపోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేవరుప్పుల: ఆలయంలో మహిళల దీపారాధన

లింగాలఘనపురం: జీడికల్ ఆలయంలో పోటెత్తిన భక్తులు

జనగామ రూరల్ : పూలతో శివలింగం అలంకరణ

బచ్చన్నపేట: అభిషేకాలు చేస్తున్న భక్తులు

క్షీరగిరికి పోటెత్తిన భక్తజనం

సోమేశ్వర లక్ష్మీ నర్సింహస్వామికి ఘనంగా పూజలు
వైభవంగా ఖండజ్యోతి వెలిగించే కార్యక్రమం
ఏర్పాట్లు సరిగా లేవని భక్తుల ఆగ్రహం

ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి దంపతులు

పాలకుర్తి, నవంబర్ 15: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీసోమేశ్వర లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం భక్తులు పోటెత్తారు. దేశంలోనే మూడో పుణ్యక్షేత్రమైన ఈ ఆలయంలో అఖండజ్యోతిని వెలిగించే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి హరిహరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు డీవీఆర్ శర్మ, లక్ష్మన్నశర్మ, అనిల్‌శర్మ, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఐ గట్ల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. తహసీల్దార్ పీ శ్రీనివాస్‌స్వామిని దర్శించుకున్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం 7గంటలకు నిండు పున్నమి చంద్రుడి సాక్షిగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి-రాజారామ్మోహన్‌రెడ్డి దంపతులు, పీఠాధిపతి స్థితప్రజ్ఞానంద సరస్వతి చేతులమీదుగా అఖండజ్యోతిని వెలిగించారు. భక్తులు భక్తి పారవశ్యంతో అఖండజ్యోతిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకుర్తి ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సొంత ఖర్చులతో ఆలయం ఆవరణలో ప్రత్యేక గదులు నిర్మించనున్నట్లు చెప్పారు. సాయంత్రం ఆలయంలో విద్యుత్ దీపాల వెలుగులతో కార్తీక శోభ సంతరించుకుంది.

ఏర్పాట్లపై భక్తుల ఆగ్రహం

కార్తిక పౌర్ణమిని సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరాగా ఆలయ అధికారులు సరిగా ఏర్పాట్లు చేయలేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడ్డామని భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి కల్పించలేదని మండిపడ్డారు. గత ఏడాది కంటే ఈ ఏడాది వసతులు కల్పించడంలో ఆలయ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని భక్తులు ఆగ్రహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మోహన్‌బాబు, తహసీల్దార్ పీ శ్రీనివాస్, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, వీరమనేని యాకాంతారావు, జలగం కుమార్, చిలువేరు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సోమేశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

క్షీరగిరిపై ఉన్న గండ దీపంలో నూనె పోస్తున్న భక్తులు

గిరినుల ఆశాజ్యోతి బిర్సాముండా

జనగామ చౌరస్తా, నవంబర్ 15: గిరిజనుల ఆశాజ్యోతి ధర్తి ఆబా భగవాన్ బిర్సాముండా అని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బిర్సాముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరై బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిర్సాముండా గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచడం, చైతన్యపరచడంలో ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కుగ్రామంలో పుట్టి పెరిగి బ్రిటీశ్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. ఆయన జయంతి సందర్భంగా ప్రధాని మోదీ 'ధర్తి ఆబ జన గ్రామ ఉత్కర్ష్ అభియాన్' (సంకల్పం నుంచి సత్వర ఆచరణ దిశగా) అనే పథకాన్ని రూ.6,900కోట్లతో ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ పథకం కింద జిల్లాలోని జనగామ, నర్మెట, తరిగొప్పుల, చిల్పూరు, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల ఏడు మండలాలను ఎంపిక చేసినట్లు వివరించారు. గిరిజనులు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి ప్రేమకళ, వ్యవసాయశాఖ అధికారి రామారావునాయక్, డీఈవో రాము, కలెక్టరేట్ ఏవో మన్సూరి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

లంబాడాల భూముల జోలికొస్తే ఖబడ్దార్

- ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీరా స్వామినాయక్

జనగామ చౌరస్తా, నవంబర్ 15: వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామ లంబాడాల భూముల జోలికొస్తే ఖబడ్దార్ అంటూ లాంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీరా స్వామినాయక్ హెచ్చరించారు. లంబాడాలపై దాడులు చేస్తూ ధన, మాన, ప్రాణాలతో చెలగాటం ఆడడంతోపాటు అనేక చిత్రహింసలు పెడుతూ భూములు లాక్కోవాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చూస్తోందని లంబాడాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో నిరసన తెలిపారు. తమను కాపాడాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లగచర్ల చుట్టుపక్కల సుమారు ఐదు తండాల్లో నివసిస్తున్న నిరుపేద లంబాడాల వ్యవసాయ భూములను ఫార్మా కంపెనీల పేరిట ప్రభుత్వం దౌర్జన్యంగా లాక్కోవాలని చూడడం సరికాదన్నారు. తమ ఉపాధితోపాటు ఉనికికి ప్రమాదం ఏర్పడుతుందని భావించిన లంబాడలు రాజకీయపార్టీలకు అతీతంగా ఒక్కటై అభిప్రాయాలను తెలియజేసే క్రమంలో ఆవేశంతో కలెక్టర్‌పై తిరగబడ్డారని పేర్కొన్నారు. దీన్ని సాకుగా చూపుతూ సీఎం రేవంత్‌రెడ్డి, సోదరుడు తిరుపతి రెడ్డి కలిసి అమాయక లంబాడాలు 50 మందిని అక్రమంగా అరెస్ట్ చేయించి, థర్డ్ డిగ్రీ ప్రయోగించి, బూటకపు కేసులు పెట్టించి చర్లపల్లి జైలుకు తరలించడం దుర్మార్గమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇదేవిధానంతో ముందుకు వెళ్తే రాష్ట్రంలోని లంబాడాలంతా ఐక్యంగా భూములను కాపాడుకుంటామని పేర్కొన్నారు. వచ్చే స్థానికసంస్థల ఎన్నికల్లో ఓట్లతో బుద్ధి చెప్పడం జరుగుతుందన్నారు. స్థానిక 2వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, కాలురామ్‌నాయక్, కొర్ర రాజేందర్, కొమురెల్లి, రాజు, చందు, రఘు, శంకర్, దేవి, ధర్మభిక్షం పాల్గొన్నారు.

జనగామలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న లంబాడా నాయకులు

ట్రైనీ కానిస్టేబుళ్లకు జూనియర్ అసిస్టెంట్ జాబ్‌లు

బాలకృష్ణ ప్రదీప్

బచ్చన్నపేట/ కొడకండ్ల, నవంబర్ 15: ఇటీవల విడుదలైన గ్రూప్-4 ఉద్యోగుల జాబితాలో జిల్లాకు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు సాధించారు. బచ్చన్నపేట మండలం తమ్మడపల్లికి చెందిన ఎలుగుల బాలకృష్ణ పదో తరగతి వరకు స్థానికంగా చదివిన తర్వాత ఇంటర్మీడియట్ ఏబీవీ, డిగ్రీ జనగామలోని ప్రైవేట్ కళాశాలలో పూర్తి చేశాడు. పీజీ పూర్తయ్యాక కానిస్టేబుల్ పరీక్ష రాసి ఆ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ప్రస్తుతం శిక్షణలో ఉండగానే గ్రూప్స్-4లో రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించాడు. కాగా, కొడకండ్ల మండలం కడగుట్ట తండా పంచాయతీ పరిధి బోడతండాకు చెందిన కునుసోత్ జోగ్యా, భారతి దంపతుల కుమారుడు కునుసోత్ ప్రదీప్ పదోతరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్మీడియట్ చదివే స్థోమత లేక జేసీబీ డ్రైవర్‌గా పని చేశాడు. ఆ సమయంలో మేనమామ శుక్లా ప్రోత్సాహంతో ఇంటర్, డిగ్రీ పూర్తి చేశాడు. డిగ్రీ ఫస్టియర్ నుంచే గ్రూప్స్ వైపు మొగ్గు చూపాడు. డిగ్రీ పూర్తయ్యాక పూర్తిగా గ్రూప్స్‌కు సన్నద్ధమై ఇటీవల గ్రూప్-4లో రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ సాధించాడు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 15 : మండలంలోని శివునిపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం కుసుమ రమేశ్, ఫిజికల్ డైరెక్టర్ కొండ రవి తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ హనుమకొండలోని జేఎన్ఎస్‌లో ఈ నెల 14న జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ 17 ఏళ్ల విభాగంలో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. బాలుర విభాగంలో తొమ్మిదో తరగతి చదువుతున్న దేవర చరణ్, గుగులోత్ మధుసూదన్, బాలికల విభాగంలో పదో తరగతి చదువుతున్న బానోత్ మణి ఎంపికైనట్లు వివరించారు. ఈ నెల 16 నుంచి 18 వరకు నిర్మల్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

అర్హులైన రైతులందరికీ రుణాలు అందిస్తాం

ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ ఆవరణలో సహకార జెండాను ఆవిష్కరించిన చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి

పాలకుర్తి, నవంబర్ 15: మండలంలో అర్హులైన రైతులందరికీ సహకార బ్యాంక్ ద్వారా రుణాలు అందిస్తామని ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సహకార వారోత్సవాల్లో భాగంగా బ్యాంక్ ఆవరణలో సహకార జెండాను జిల్లా సహకార అధికారి కోర్నేలియస్‌తో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సహకార బ్యాంక్‌ను పటిష్టం చేశామన్నారు. అనంతరం మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, సీఈఓ కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్లు గూడ రాఘవులు, వీరన్న, చింతం వెంకన్న, గంట వీరయ్య, దండబోయిన నాగమల్లు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న మిత్ర బృందం

పాలకుర్తి, నవంబర్ 15: తోటి స్నేహితుడి కుటుంబానికి పదో తరగతి బ్యాచ్ స్నేహితులు చేయూతనిచ్చారు. గోరంతల భాస్కర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మండలంలోని ఈరవెన్ను ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదోతరగతి కలిసి చదివిన స్నేహితులు అతడి చిన్న కుమార్తె సుస్మిత పేర రూ.70వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, బాండ్ పేపర్‌ను శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. మిత్రులు పులి యాకయ్య, గోరంతల ఎల్లస్వామి, అనుముల ఎల్లయ్య, చిలుముల రమేశ్, బొట్టు సురేశ్, ముస్కు యాకయ్య, అనుముల మహేందర్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్సై నవీన్‌కుమార్

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

చిల్పూరు, నవంబర్ 15 : రైతులు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ సూచించారు. మండలంలోని మల్కాపూర్ ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాన్ని ఎస్సై శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అపరిచితుల నుంచి వచ్చిన లింక్ మెసేజ్‌లను ఓపెన్ చేయవద్దని, ఓపెన్ చేస్తే వచ్చిన ఓటీపీ చెప్పొద్దని తెలిపారు. అపరిచితుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రంలో రికార్డ్ బుక్‌లను పరిశీలించారు. రైతులు పోల్లేపల్